

రాజ్‌హంస్ పిక్చర్స్ వారి... గేవాకలర్ నృత్యదృశ్యాలతో

మాయాజాలం

[తెలుగు చిత్రం]

మాటలు-పాటలు: శ్రీశ్రీ ✦ తెలుగు నిర్మాణం: ఫిలింసెంటర్ [మద్రాసు]

దర్శకత్వం: బాబూభాయి మిస్త్రీ

మాయాజాలం - కథాసంగ్రహము

రాజగఢాన్ని పరిపాలించే మంత్రవేత్త వీరసింహుడు తన తుచ్ఛ మనోరథాన్ని తీర్చుకునేందుకుగాను బేతాళుని ప్రార్థించి, అతని వద్దనుంచి, ఒకమంత్రదర్పణం, ఒకమంత్ర గోళం తీసికొని, "పంచలక్షణాలు గల కన్యను వివాహం చేసుకొని భూతనాథుని పూజిస్తే అన్ని కోర్కెలు తీరగల" వని బేతాళుడు చెప్పగా విని సంతోషిస్తాడు.

ఒకరోజు వీరగఢ రాజకుమారిని అపహరించి తీసుకు రాగా విజయుడనేవీరుడు ఆమెను రక్షిస్తాడు. మంత్రవేత్త పారిపోతాడు. అనంతరం విజయుడు రాజకుమారికి వీడ్కోలు తెలిపి, తన తండ్రిని అన్వేషించడానికిగాను వెళ్ళిపోతాడు.

దారిలో అతనికి వడిసెల విసురుతున్న మంజుల పరి చయమవుతుంది.

ఒక పండుగరోజున మంజుల, ఆమె తండ్రి, విజయుడు దేవాలయానికి వెళ్ళగా ద్వారంవద్ద రాజసైనికులు అటకా యిస్తారు. విజయుడు సైనికులతో పోరాడుతాడు. మంజుల తండ్రికి గాయం తగులుతుంది. అదేసమయంలో అక్కడకు వచ్చిన వీరసింహుడు పూజారిని హెచ్చరించి, మంజుల తండ్రి మీద జాలిపడినట్లు నటించి, చికిత్స చేయించే నెపంతో విజయుని చెరలో బంధిస్తాడు.

గాయపడిన మంజులతండ్రి, వీరసింహుడు పరమదురాత్మ ర్గుడనీ, సోదరుని హత్యజేసి రాజ్యం అపహరించాడనీ, అతనిపై పగతీర్చుకోవలసిందని మంజులకు చెప్పి ప్రాణం విడుస్తాడు.

తర్వాత మంజుల యుక్తి చేసి చెరలో ఉన్న విజయుని కలిసికొని, అతనినీ అక్కడనే బంధించబడిన రాజమాతనూ విడుదల చేస్తుంది.

విశ్వాస పాత్రుడైన ఒకసేవకుడు రాజమాతతో విజయుడే ఆమె పుత్రుడని తెలియజేస్తాడు. ఇదివిని రాజమాత పరమానంద భరితురాలవుతుంది.

ఆమరునాడు రాజకుమారిని సంధించి విజయుడు మరలి వచ్చే సరికి రాజమాత అత్యంతాపాయ స్థితిలో ఉండడం చూస్తాడు. సేవకుడతనితో మంత్రవాది మంజులను అపహరించాడనీ, ఆమెను రక్షించడానికి విఫలయత్నంచేసి రాజమాత గాయ పడిందనీ తెలియజేస్తాడు. రాజమాత కుమారుని సమక్షంలోనే మరణిస్తుంది

విజయుడు మంజులను వెదక్కుంటూ తిరగడంలో ప్రియతమ అనేకన్యను కలుసుకుంటాడు. ఆమె ప్రియునికూడా మంత్రవేత్త అపహరించి గుహలో బంధించి నందువల్ల ఇద్దరూ గుహలో ప్రవేశిస్తారు.

ఈలోగా మంత్రవాది రాజకుమారిని కూడా అపహరించి గుహలోనికి తీసుకువస్తాడు. విజయునీ, ప్రియతమనూ అక్కడ చూసి వారిని సూక్ష్మజీవులుగా మార్చి ఒక చిన్న పంజరంలో బంధిస్తాడు.

తరువాయి కథను వెండితెరమీద చూచి ఆనందించండి !

పాటలు

1 పాట

రాజకుమారి : రమ్మా రమ్మా చెలీ - చెలీ
రమ్మా రయమ్మున
రమ్మా చెలీ-రమ్మాయిటూ।
రమ్మా రమ్మా సఖీ !

పూలమాలలాడె చూడుకోయకే చెలీ !
మందారమే పందాలు వేయగోరనే సఖి !
అహాకోరనే సఖి !
ఈ తోటలందు ఆటలాడరారె చప్పున ॥రమ్మా॥

సయ్యాటలాడ జాలు బాలతక్కితారెనా!
కయ్యాలనాడి తానెదారి తప్పి జారెనా!
దారితప్పి జారెనా!
ఆరాటమేల నేడె చేరరాక తప్పునా! ॥రమ్మా॥

ఆ మాయలాడి చేరి ఈమె మారకున్నది!
ఈసీమచేర నేలనే ప్రమాదమన్నది!
ప్రమాదమన్నది!
కోపించి భామసోలె చూడరారె చప్పున! ॥రమ్మా॥

2 పాట

మంజు : ఓ...... గిలి! గిలి! గిలి!
అమ్మాయి, అమ్మాయి, అమ్మాయి.
చెలి, చెలి, చెలి, ఆగాలినడగాలి!
కళ్లతోనె చెప్పాలి! ఓ చిన్నిచిలకా!

ఆగరాదబాల ఈలాగ జాగుమేలా!
ఈ అందమైన వేళ ఫలించె ఆశలే ॥ఓ...॥

చేలనిండె నీరూపె కానబడ్డది !
లాలనగ ఊరించ గోరియున్నది!
ఇంక మనమారంగ పాడమన్నది!
హాయిగా చూడండి చూస్తేనే చాలునండి.
ఈకోమలీ పాడింది నేడే రాగమాలిక ॥ఓ...॥

చెలియ రంభలాగే సింగారించెనో!
చిలక తల్లి లాగే అందాల నించెనో!
నన్నె చూడుమన్నట్లు పలకరించెనో!
నటనమాడేనే ఈతోటనవ్వేనే!
నీనయనాల నే ఊగదీపమాలిక ॥ఓ చెలి చెలి॥

నిలు నిలు పంతాలు నాతోనా!
లేనె లేద కాసింతముందు చూపే!
గాలిలోనె ఊగనే ఊయ్యాలతే
నీ సఖుడు వచ్చాడే !
నీ కెంతో హాయి నేడే!
ఏ అడ్డేలేక సాగేను!
సరదాలిక ॥ఓ...చెలి చెలి॥

3 పాట

మంజు : రాధాప్రియానా! ఆశాపధాన।
లాలించు రాగాలే! పాడనో చెలీ।
కోరి, పాడనో చెలీ!
సమస్త లోకము నీచరణమ్ముల

సమాశ్రయమ్మున నిలిచే
రమాలోల ఈవేళ బాలికల
రాసక్రీడయె గెలిచే!
రాధానీపయి ప్రేమజనించగ!
నీతోడ గూడదలిచే!
సదారహించు సొంపే మురళీ
మురళీ రమ్మని అడిగే! హాయి

కృష్ణ : మనసే భ్రమించి! రాధా ప్రేమించే!
పాడేను పాటలే మత్త కోకిల
కోరి మత్తకోకిల! హాయి!

కోరస్ : రాధా ప్రియానా! ఆశాపథాన!
లాలించు రాగాలే! పాడెనో చెలీ!

కృష్ణ : కేశమె చెదరా నయనమె అదరా।
ముదమున మువ్వలై అలరా!
శోకమె రేగే ప్రాణమె సోలె
దయచూపరాద చెలియా!
చెంతకురావో చిక్కితి నేనీ!
టక్కరి కాముని వలలా!
మరవగజాలా నెచ్చెలి రాధా!
నీ నేత్రాల కళలా! హాయి!

మంజు : రాధా ప్రియానా! ఆశాపథాన!
లాలించు రాగాలే! పాడెనో చెలీ!
రాసక్రీడల కుంజలతల వేళ్ళ!
చల్లని హాయిగనించే!
గోపికలాడెడు ఈమధువనమే!

తీయని శోభవహించే!
రాధానీపయి ప్రీతిజనించగ!
నీతోడ కూడ దలిచే!
సదా రహించు సొంపే మురళీ!
మురళీ రమ్మని అడిగె! హాయి! మురళీ
రమ్మని అడిగె! రాధా!!

4 పాట

ప్రియతమ : మైకమాయె చూడగా- ఆహా
తూకమై జోడీ!
సుందరి : లోకం ప్రీతికి శత్రువులే!
ప్రియ : లోకాన్నే పాతిపెడతా!!
సుందరి : చాలు బడాయ్ ఓరాజా!
మైకమే నీగోలా!
ఈలోకం మనదసలేకాదే!
ఎలాగ పాతేవోయీ!
ప్రియ : ఖుషీగా పాతిపెడతా!
సుందరి : మనకీ మనకీ సామ్యంఏదీ!
మనకేముందీ ప్రీతి
నేనెరుగను నీకులగోత్రాలు!
నేనెరుగను నీజాతి! మనిషీ! నేనెరుగను
ప్రియ : జాతి ప్రీతికీ శత్రువులే! ఆజాతిని
పాతిపెడతా!!
ప్రియ : ప్రేమ దివాణంలో యిరువురమూ!
పాగావేదాం రావే!
సుందరి : చాలును బాబూ మనయిరువురి
మరణం ఒకటే బాకీ!
ప్రియ : మరణం ప్రేమకి శత్రువులే!
అమరణాన్నే పాతిపెడతా! ॥మైక॥

సుందరి : మాటలు మాత్రం బాగున్నాయా!
చల్లని మాటే చాలా!
పైసాలేని మాటలు పొల్లే
చూపించాలి పైసా!

ప్రియ : పైనా ప్రీతికి శత్రువులే!
ఆపైసామీద తుపాకి! ||పైకమాయె||

5 పాట

విజయ : కలిసే హృదయాలు మానంవిడి పాడాలి!

రాజకుమారి : అలరారెడి పాటలచే!
చెలి ఊహాలె మారాలి! ఆహాహా!

రాజకుమారి : కలిసే హృదయాలు మానం విడిపాడాలి!

విజయ : హాసియించు వసంతాన!
సఖి చూపె సుమించాలి! ||కలిసే||

విజయ : అందాలు మరందాలై! ప్రవహించెనుగా నేడు!

రాజకుమారి : ఈతుమ్మెద మోజుపడి!
చెలిమానసమే ఏలూ!

విజయ : ఇది సమయం రానాతో!
కాదనకా నారాణి!

రాజకుమారి : నాహృదియే నీదాయే!
సుఖమయమై పులకించే!ఆహాహా!

రాజకుమారి : నాఆశలు జగమేలు!
ఈఆమనివేళ సఖా!

విజయ : నాఊహాలె సాగునులే!
ఇపుడూయలలై రమణి!

రాజకుమారి : గాలుల గీతాలు!
సుమహృదయము నాడించే!

విజయ : అది హృదయము కాద చెలీ!
నిన్ తలచెడు ప్రాణాలే! అహా!

విజయ, రాజకుమారి : క సే హృదయాలూ!
మౌనం విడి పాడాలి!

విజయ : హాసియించు వసంతాన
సఖి చూపే సుమించాలి! ॥కలిసి॥

6 పాట

మంజుల : జ్ఞానమూ! ధ్యానమూ!
ఆ .... ధ్యానమూ!
ఛూ ఛూ ఛూ మంత్రము!
యంత్రము-జంత్రము-తంత్రమూ!
ఈలోకానా కనరాదు!
గాలించగ చెలి మస్తాబు!
యంత్రము-జంత్రము-తంత్రము!
నీకలతలనే మరవాలి!
అడ్డంగా కథ మార్చాలి!
దానద్దం లాగ చూపి! ఆ
అర్థం తెలిసినవారి! - నిలా పోయి! అలాగొచ్చి!
ఇక నవ్వించాలి నేడు!
యంత్రము- జంత్రము- తంత్రము!

7 పాట

మంజుల : ఫలియించునోయి రాజా!
ఫలియించునోయి!
కనిపించక నీలో వాడు స్నేహం!
ఫలియించునోయి!

సుందరి : రాజా! ఫలియించునోయి!

మంజుల : కేగి ఉప్పొంగే యీశోభ!
నీదేనోయీ రాజా!
ఇదిగో అంతా అందని అందం!
నాటకమేనోయి రాజా!

సుందరి : ఆగవయ్యా నాగులయ్యా- అయ్యా
ఈనలుపు కొప్పుల వారిని కనవోయ్
ఫలియించునోయి రాజా!

మంజుల : మనసేలేక మసలే సీమ
ఆడించు నేమొ నెలతా!
కోరిక దాచెడి కోమలి అయితే!
పరి పరి రీతుల కలతా!

సుందరి : పోయిన సామ్మె రాదోయి సఖా!
నీకు రాదోయి సఖా!
ఈఆటోపాలే దేనికి ఇపుడు!
ఫలియించునోయి రాజా! ఫలియించు

మంజుల : కదిలేజాడ యెదయే తెలిపి!
కన్నేకంటిని కలిసి!
నాతల నిండా నీకథలైతే!
నదియే చేరును జలధి!

సుందరి : ఆశలన్నీ ఈ పేరా!
నీపనికి మాలిన - నిరాశ వీడు
ఫలియించునోయి! రాజా!
ఫలియించునోయి!

8 పాట

రాజకుమారి :

జటాకటాహ సంభ్రమ!
భ్రమన్నిలింప నిర్ఝరీ!
విలోల వీచి వల్లరీ!
విరాజమాన మూర్ధనీ!
ధగ, ధగ, ధగ, జ్వలల్లలాట
పట్ట పావకే!
కిశోర చంద్ర శేఖరే!
రతిః ప్రతిక్షణం మమా!

ఓంకారమయా గిరివాసా!
మహిమాకర పాహి మహేశా!

ఓదయా మయా ఈశరమణీ!
ప్రియ మూర్తిని కాంచగ లేదా !ఓం!

నీరసించి హీనమాయె!
నేత కాంతియే!

నిరాశచే వాడి వాడి
తూలు ప్రేమయే!

సఖుడు లేని జీవితమే!
మరణ మాయెగా!

ప్రణయ సుధా పాత్ర ఘోర
గరళ మాయెగా!

ఓ అంబరకేశ నటేశా!
ప్రతిమాలిన ఫలిత మిదేనా!
ఓదయామయా ఈశరమణి!
ప్రియమూర్తిని కాంచగలేదా!

తేలి తేలి ప్రేమగీతి రేగె నామది!

భారమైన ఆరడియే ఇదేనామది!
తలపు తలపు కఠోరమై!
కలచె ఆమని!
బోధపడని నాకథయే!
పూర్తి అయినదా!
ఓ గళసంవళిత ఫణేశా!

ప్రియు జేర్చగ రాదే మహేశా!
ఓదయామయా ఈశరమణి!
ప్రియమూర్తిని కాంచగలేదా! ॥ఓదయా॥

తారాగణం

రంజన్, చిత్ర, మనోహర్ దేశాయ్, మారుతి
రాధిక, పాల్ శర్మ కృష్ణకుమారి.

నేపథ్య సంగీతం
పి. సుశీల, యస్. జానకి, ఎల్. ఆర్. ఈశ్వరి,
పి. బి. శ్రీనివాస్.

కథ	...	ఎస్. రామనాథన్
మాటలు, పాటలు	...	శ్రీ శ్రీ
మ్యూజిక్	...	విజయభాస్కర్
స్క్రీన్ ప్లే	...	విశ్వనాధ్ పాండే, పండిట్ మధుర్
ఛాయాగ్రహణం	...	హరేన్ భట్
ఎడిటింగ్	...	కమలాకర్
శబ్దగ్రహణం	...	ఎమ్. బి. వాల్కే
అసిస్టెంట్	...	మూసా ఇబ్రహీం
సౌండ్ ఎడిటింగ్	...	ఎమ్. తాతయ్య
అసిస్టెంట్స్	...	కందస్వామి, శిక్టర్
డైలాగ్ డైరెక్షన్	...	యు. సరోజ

తెలుగునిర్మాణ పర్యవేక్షణ : శాల్ జి. యాదవ్

సినేరియో స్పెషల్ ఎఫెక్ట్స్ & డైరెక్షన్
బాబూభాయ్ మిస్త్రీ

తెలుగు చిత్రనిర్మాణం :
ఫిలిం సెంటర్, మద్రాసు